



మాట్లాడుతున్న వినియోగదారుల ఫోరం సభ్యులు నారాయణ రెడ్డి

రైల్వే సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎం 48 గంటల దీక్ష, మహాధర్నా విజయవంతం


రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

కర్నూలు నుండి విజయవాడకు ఇంటర్సిటీ రైలును నడపాలని, ఆగిపోయిన మచిలీపట్నం రైలును కొనసాగించాలని, రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ పూర్తి చేసి యువతకు ఉపాధి కల్పించాలని, కొత్త రైల్వే లైన్లు వేయాలని సిపిఎం ఓల్డ్, న్యూ సిటీ కమిటీలు కర్నూలు రైల్వే స్టేషన్ ముందు ఈనెల ఒకటో తేదీ నుండి 48 గంటలు దీక్షలు, సోమవారం నాటి మహాధర్నా విజయవంతం మయ్యాయి. సిపిఎం నాయకులు, కార్యకర్తలతో పాటు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు ధర్నాకు భారీ ఎత్తున తరలి వచ్చారు. సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు రైల్వే అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి రాముడు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఉన్న రైళ్లను రద్దు చేయడమా? పూర్వ రాజధానిగా ఎంతో చరిత్ర కలిగిన కర్నూలు ప్రజల రవాణా సమస్యలపై వారి చేత ఎన్నికయిన ప్రజా ప్రతినిధులకు, అధికార గణానికి శ్రద్ధ లేదని సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత 2015 నుండి కర్నూలు నగరానికి రైల్వే సౌకర్యాలు కల్పించాలని అనేకసార్లు కేంద్ర ప్రభుత్వానికి, రైల్వే అధికారులకు విన్నవించినా కదలిక లేకపోవడం దుర్మార్గమన్నారు. ఈ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, ఎండి ఆనంద్ బాబు, ఎండి.అంజిబాబు ఆయా ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా కమిటీ సభ్యులు ఎన్.అలివేలు, నగేష్, విజయ రామాంజనేయులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ సాయి బాబా, సుధాకరప్ప, నరసింహులు, కె.ప్రభాకర్, అబ్దుల్ దేశాయ్, రామకష్ణ, షరీఫ్, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామల, అరుణ జిల్లా నాయకులు పద్మ, రత్నమ్మ, కుమారి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా, ఉశేన్‌బాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి, ఉదయ్, రంగప్ప జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఆటో యూనియన్ నగర కార్యదర్శులు రాధాకృష్ణ, మహముద్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ జి కృష్ణ, పెదబాబు, నగర కార్యదర్శి భాస్కర్, చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు మహమ్మద్ రఫీ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి ఏసు, శంకర్, ఖాజాబాషా, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి బృందం రైల్వే సమస్యలపై అభ్యుదయ గీతాలు ఆలపించింది.

రహదారి భద్రతా చర్యలు పాటించాలి

- వినియోగదారుల ఫోరం సభ్యులు నారాయణరెడ్డి
- జెవివి ఆధ్వర్యంలో సదస్సు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

రహదారి భద్రత చర్యలను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా వినయదారుల ఫోరం సభ్యులు ఎన్.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కర్నూలు బీకాంప్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగస్వామి నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వినియోగ దారుల ఫోరం సభ్యులు ఎన్. నారాయణరెడ్డి, ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.దివాకర్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు బిడి.సుధీర్ రాజు పాల్గొన్నారు. వై నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోడ్డు మీద నడిచేటప్పుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందన్నారు. రోడ్డు భద్రత అంటే కేవలం డ్రైవర్స్ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. జె. దివాకర్ బీడీ సుధీర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే రహదారి భద్రత నియమాలు నేర్చుకుంటే సమాజం మొత్తం సురక్షితంగా ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జెవివి నగర కార్యదర్శి నాగరాజు, నగర్ నాయకులు తిమోతి, కళాశాల సీనియర్ అధ్యాపకులు చిన్న మల్లేశ్వరుడు, ఇతర బోధనా సిబ్బంది , విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెతికి తీయాలి : డాక్టర్ బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థుల్లోసృజనాత్మకతను వెతికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం కర్నూలు బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏకాంపు కట్టమంచి రామలింగారెడ్డి మున్సిపల్ పాఠశాలలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బ్రహ్మారెడ్డితో పాటు బాలోత్సవ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ మాట్లాడుతూ న్యూటన్, గెలీలియో గురుత్వాకర్షణ సిద్ధాంతం కనుగొన్న తరువాత ప్రపంచమే మారిపోయిందన్నారు. ఇలాంటి పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, బాలోత్సవ జిల్లా నాయకులు రమణారెడ్డి, బసవరాజు, సాయి ఉదయ్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న డాక్టర్ బ్రహ్మారెడ్డి

ఎన్‌టికె నాయక్‌కు జువెల్ పురస్కారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీ రెక్టర్ ప్రొఫెసర్ ఎన్‌టికె నాయక్ కు జువెల ఆఫ్ కర్నూల్ పురస్కారం కర్నూలు జిల్లా మేధావుల ఫోరం అందజేసింది. సోమవారం రాయలసీమ వర్సిటీలో జిల్లా మేధావుల ఫోరం ఆధ్వర్యంలో అమర్త్యసేన్, అబుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య మన్సూర్ రెహ్మాన్, వర్సిటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కృష్ణరెడ్డి మాట్లాడుతూ నిరంతరం విశ్వవిద్యాలయ కార్యక్రమాలలో ఉన్నత మైన సేవలందిస్తున్న ప్రొఫెసర్ నాయక్ ని కర్నూలు జిల్లా మేధావుల వేదిక సన్మానించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్లస్టర్ విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ అఖ్తర్‌భాను, అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మునిస్వామి, డాక్టర్ రవి.కుమార్, డాక్టర్ మోజెస్ పాల్గొన్నారు.


ఎన్‌టికె నాయక్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న మన్సూర్ రెహ్మాన్ తదితరులు

అర్జీలకు వేగవంత పరిష్కారం : కలెక్టర్ సిరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రజల నుండి వచ్చిన అర్జీలను, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ..సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీ వచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతి రోజు లాగిన్ ఓపెన్ చేసివాటిని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వికలాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఒ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అన్నారు. సోమవారం వైద్య, ఆరోగ్య శాఖా లోని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సమస్థ ద్వారా కర్నూలు జిల్లాకు చేరుకున్న నూతన మొబైల్ ఐసిటిసి వాహనాన్ని జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ ,జిల్లా రేవేన్యూ అధికారి వేంకట నారాయణమ్మ, ఆసుపత్రుల సమన్వయం అధికారి డాక్టర్ ఎన్.జఫరుల్లా, జిల్లా మలేరియా అధికారి ఎ.నూకరాజు, ఎపి సాక్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ అలీ హైదర్, పాల్గొన్నారు.

సమిష్టి కృషితో కుష్టి వ్యాధి నిర్మూలించాలి

సమిష్టి కషితో కుష్టి వ్యాధిని నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి పేర్కొన్నారు. కుష్టు వ్యాధి గ్రస్తులకు గుర్తించే కార్యక్రమం అమలుకు సంబంధించి జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 17 నుంచి నవంబర్ 30 వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపయిన్ ద్వారా 14 రోజులపాటు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి అందరినీ పరీక్షించాలన్నారు. కుష్టువ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తక్షణమే వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి , జిల్లా కుష్టు, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్, సభ్యులు డాక్టర్ పి లీనారెడ్డి, టిహెచ్ వార్డు వైద్య అధికారిరెడ్డి బాబు, పిటి , డిప్యూటీ పారామెడికల్ అధికారులు , టి. చంద్రశేఖర్ రెడ్డి, వై.సుబ్రహ్మణ్యం, జిల్లా కుష్టు నివారణ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రకతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పేర్కొన్నారు. సోమవారం ఉద్యానవన భవనంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ట్రైనీ ఇంటర్నల్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం అంటే తనకు చాలా ఇష్టమని తను కూడా పదవీ విరమణ పొందిన అనంతరం వ్యవసాయం చేస్తానన్నారు. సహజ వ్యవసాయం ద్వారా పండించిన పంట ఉత్పత్తులు చాలా కాలం నాణ్యతతో ఉంటాయన్నారు. రైతులు ఒకపంట రకం వేయకుండా 2, 3 రకాల పంటలు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఇంచార్జి ఉద్యాన శాఖ అధికారి మదన్ మోహన్ గౌడ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, ఎపిసిఎన్ఎఫ్ డిపిఎమ్ మాధురి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర ఎ.సిరి


మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు రాఘవేంద్ర

మౌలిక సదుపాయాలు కల్పించాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : అంబేద్కర్ నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు మండలం దిన్నెదేవరపాడు పంచాయతీ, అంబేద్కర్ నగర్‌లో డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం డివైఎఫ్ఐ నాయకులు శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర జెండాను విష్కరించారు. ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ నగర్ సమస్యలకు నిలయంగా ఉందన్నారు. రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు లాంటి కనీస సదుపాయాలు ప్రభుత్వాలు కల్పించలేదన్నారు. అనేక సంవత్సరాల నుండి ప్రజలు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం లేక మురుగు నీరు రోడ్లపైకి చేరుతున్నాయన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు అంబేద్కర్ నగర్ పరిస్థితి ఉందన్నారు. అంబేద్కర్ నగర్ ను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులకు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. డివైఎఫ్ఐ నాయకులు వై.శంకర్, వెంకటేష్, నరసింహ, మస్తాన్, మధు, ఎస్.శంకర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

చట్టపరంగా న్యాయం చేస్తాం : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 97 ఫిర్యాదులు వచ్చాయని ఎస్‌పి విక్రాంత్ పాటిల్ తెలిపారు. విచారణ జరిపి చట్టపరంగా ప్రజా ఫిర్యాదుల వేదిక ఫిర్యాదుదారులకు న్యాయం చేస్తామని ఎస్‌పి అన్నారు. కర్నూలు ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో కర్నూలు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో ఎస్‌పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 97 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ఉపేంద్రబాబు , సిఐలు శివశంకర్, ఇబ్రహీం లు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ ఆదేశించారు. సోమవారం నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 28 అర్జీలు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు.

స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి- కోడుమూరు

కోడుమూరులోని పేదలందరికీ స్థలాలిచ్చి పక్కా గృహాలు నిర్మించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు గఫూర్ మియ్యా ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. గఫూర్ మియ్యా మాట్లాడుతూ కోడుమూరు టౌన్‌లో దాదాపు 50 వేల జనాభాఉంటున్నారన్నారు.ఇందులో మెజారిటీగా భవన నిర్మాణ కార్మికులు, చేనేత కార్మికులు ఉన్నారని, వారంతా కష్టపడి పని చేస్తే నే కుటుంబాలు గడుస్తాయన్నారు. వచ్చిన కూలీలతో ఇంటి అద్దెలు కట్టుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతం ప్రభుత్వంలో కోడుమూరుకు సంబంధించిన పేదలకు వెంకటగిరి గ్రామంలో ఉపయోగంలేని చోట కొండమీద ఇంటి స్థలాలు ఇచ్చారన్నారను. అందులో ఎలాంటి వసతులు లేని చోట కొండపై గృహాలు నిర్మించుకోవాలంటే ఇబ్బందులు వస్తాయన్నారు. అక్కడ గృహాలు నిర్మించడానికి ఎవరు సాహసించలేదన్నారు. ప్రజలకు అనువైన చోట ఇంటిస్థలాలు ఇస్తే ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి సాహసిస్తారని, కర్నూలు, రోడ్డుకు, గూడూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, వెల్దుర్తి రోడ్లలో గ్రామానికి దగ్గర ఉన్నచోట ఇంటి స్థలాలు ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రజలకు పంచితే ఉపయోగంగా ఉంటుందన్నారు. గత 25 సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం గానీ కోడుమూరులో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వమైన ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కోడుమూరు ప్రజలకు అనువైన చోట ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గతంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటి స్థలాల కొరకు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశామన్నారు. ఇప్పుడు కూడా ప్రజలకు అవగాహన కల్పించి ఇంటి స్థలాలు , పక్క గృహాల కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సిన పరిస్థితి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎందుకంటే కోడుమూరు పట్టణంలో పరిశ్రమలు, ఇతర ఆదాయాలు సమకూర్చే కంపెనీలు కానీ ఏమీ లేవు మొత్తం చేతి కష్టంతోనే పనిచేసే కుటుంబాలని పోషించుకునే వారున్నారన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ కృష్ణమూర్తికి అందజేశారు జిపి వీరన్న, కుమారస్వామి, బుడ్డప్ప, బండశేఖర్, చిన్న వీరన్న, పుండరీ వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.


డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

సిలికా శాండ్ పరిశ్రమతో నష్టపోతున్న రైతులు

ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సిలికాశాండ్ పరిశ్రమతో రైతుల పంట పొలాలకు నష్టం జరుగుతుందని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకష్ణ పేర్కొన్నారు. సోమవారం ఓర్వకల్ మండలం పూడిచర్ల గ్రామ సమీపంలో సిలికాశాండ్ పరిశ్రమ వల్ల నష్టపోతున్న రైతుల పొలాలను జి.రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి. నాగన్న, రైతులు కృష్ణ సంజన వెంకటేశులు, రామానాయుడు పరిశీలన చేశారు. జి.రామకృష్ణ మాట్లాడుతూ సిలికాశాండ్ పరిశ్రమ నుండి వెదజల్లే దుమ్ము మొత్తం పంట పొలాలపై పడి పంట మొత్తం నాశనమైపోతుందన్నారు. దిగుబడి బాగా తగ్గిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఎలాంటి అనుమతులు లేవని అనుమతులు లేకపోయినప్పటికీ పరిశ్రమలు నడపడం చట్ట వ్యతిరేకమన్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కలెక్టర్ డాక్టర్ సిరి స్పందిస్తూ సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేసి నివేదిక పంపాలని ఆదేశించినట్లు తెలిపారు.


పొలాలను పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించండి

- ఎమ్మెల్యేకు సర్పంచి రవి మోహన్ వినతి

ప్రజాశక్తి-క్రిష్ణగిరి

క్రిష్ణగిరి మండలంబొంతి రళ్ళ గ్రామంనూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో నడవడానికి గ్రామానికి నిధులు విడుదల చేయాలని సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన పత్తికొండ ఎమ్మెల్యే కె ఇ శ్యాం కుమార్‌కు సర్పంచ్ రవి మోహన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే నిధులు విడుదల చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో మల్లికార్జున మా భాష పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారుల వివక్షత

- గుంతల్లోపడి కాళ్లు విరిగినా.. స్పందించడం లేదు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎమ్మెల్యే, కార్పొరేటర్లు నగరపాలక సంస్థ అధికారుల చుట్టూ కాళ్ల చెప్పులు అరిగేలా తిరిగినా మా కాలనీలలో రోడ్లు వేయకుండా వివక్షత చూపుతున్నారని శివారు కాలనీ వాసులు సి.మల్లికార్జున, ఎండి.యూనూస్, ఆర్ ఆనందు, ఎస్ అయూబ్, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ స్పందన కార్యక్రమంలో కాలనీ వాసులు, పట్టణ పౌర సంక్షేమ సంఘం బృందం అదనపు కమిషనర్ జివిఆర్.కృష్ణ, సూపరిండెంట్ ఇంజనీర్ శేష సాయి లకువినతి పత్రం ఇచ్చి సమస్యలను వివరించారు. వారు మాట్లాడుతూ రహమత్‌నగర్, షహరాన్‌నగర్‌లలో వర్షం వస్తే రోడ్లపై అడుగుపెట్టే పరిస్థితి లేదన్నారు. తమ కాలనీలలో నడవడానికి వీలులేని రోడ్ల పరిస్థితిన ఫోటోలు చూపించీ ఈ రోడ్లపై ఎలా నడవాలని ప్రశ్నించారు. గతంలో పంచాయితీలో ఉన్నప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్లలో చేరినప్పటికీ పెద్ద తేడా లేదని తెలిపారు. మా కాలనీల తర్వాత ఏర్పడిన కాలనీలో అభివృద్ధి అవుతున్నాయని తెలిపారు. ఎక్కడెక్కడో రోడ్లపై రోడ్లు వేస్తున్నారని, మా కాలనీలో సిమెంట్ రోడ్లు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. అడిషనల్ కమిషనర్, సూపరిండెంట్ ఇంజనీర్ మాట్లాడుతూ ముందు మెటల్ రోడ్లు వేసి ఆ తర్వాత సిమెంట్ రోడ్లు వేయాల్సి ఉందన్నారు. లూజు మట్టి తొలగించి నిబంధనల ప్రకారం సిమెంట్ రోడ్డు వేస్తే నిధులను పొదుపుగా ఉపయోగించిన వారవుతారని ఇరిగినేని పుల్లారెడ్డి సూచన చేశారు. కార్యక్రమంలో అన్వర్ బాష, ఖాజా హుస్సేన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం ఇస్తున్న నాయకులు

డిప్యూటీ డిఇఒగా శ్రీధర్ బాబు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు డివిజన్ డిప్యూటీ డిఇఒగా శ్రీధర్ బాబును నియమిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూలు నగరంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయుడిగా ఆయన పని చేస్తున్నారు. ఆయనకు అదనపు విధుల కింద కర్నూలు డిప్యూటీ డిఇఒగా నియమించారు.

డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పి.రమేష్ రెడ్డి బాధ్యతలు



ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్ : డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ కర్నూలు అసిస్టెంట్ డైరెక్టర్ గా పి.రమేష్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసిన ఎటివి రమాదేవి డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది ఏలూరు కు బదిలీ పై వెళ్లారు. ఆమె స్థానంలో నెల్లూరులో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న పి.రమేష్‌రెడ్డిని సాధారణ బదిలీలో భాగంగా కర్నూలు అసిస్టెంట్ డైరెక్టర్‌గా బదిలి చేశారు. ఆయన గతంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా నెల్లూరు 4నెలలు, అనంతపురంలో 5 సంవత్సరాల 6 నెలలు, ఎపిఎంఎస్ఐడిసి స్టేట్ జనరల్ మేనేజర్ సంవత్సరం 6 నెలలు విధులు నిర్వర్తించారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా భాద్యతలు స్వీకరించిన పి.రమేష్ రెడ్డిని వివిధ అసోసియేషన్స్ శాలువాలతో సన్మానించారు.

ఆకట్టుకున్న గయోపాఖ్యానం యుద్ధసీను

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్ : కర్నూలు ఉత్సవ్ 2025 భాగంగా సోమవారం ఉదయం నుండి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందులో భాగంగా గయోపాఖ్యానం- యుద్ధసీను ఆకట్టుకుంది. నాటక ప్రదర్శనలో భాగంగా చింతామణి-భవాని సీను, శ్రీకృష్ణ తులాభారం, శ్రీ రామాంజనేయ యుద్ధం, చింతామణి -పురాణం సీను, మా సంగు సీను నటించిన కళాకారులు ఆకట్టుకున్నారు. ఇందులో భాగంగా నాటక రంగంలో విశేష సేవ అందించిన నారాయణస్వామి కర్నూలు, భార్గవ్-కర్నూలు విజయలక్ష్మి కర్నూలు , కరీముల్లాకర్నూలు,బెస్త మల్లేశ్వరి కర్నూలు ప్రదీప్, కర్నూలు రోహిత్ కర్నూలు ఆంజనేయులు కర్నూలు,తేజ కర్నూలు, బైలుపాటి కె. సాయిచరణ్ కర్నూలు తదితరులను ఘనంగా సత్కరించారు. సాంస్కతిక ప్రదర్శనలో భాగంగా భార్గవ్ శాస్త్రీయనృత్యం, వై. గంగాధర్ బందంచే చెక్కభజన వైజాగ్ కన్నయ్య ఉపన్యాసం హరికథ అలరించింది.



నాటక ప్రదర్శనలో ఓ సన్నివేశ దృశ్యం

చేనేత కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు

- ఎపి చేనేత కార్మిక సంఘం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చేనేత కార్మికులకు రావలసిన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని డిమాండ్ చేస్తూ.. తహశీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం ఎదుట చేనేత కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి బి. కాలప్ప, అధ్యక్ష, ఉపాధ్యక్షులు కె. లక్ష్మన్న, కె. కృష్ణ, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శి పి. గోవిందు, బి. రాముడు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను తుంగలోతొక్కాయని విమర్శించారు. 50ఏళ్లు పూర్తైన చేనేత కార్మికులకు అన్ని రకాల పింఛన్లు ఇస్తామని, చేనేత గుర్తింపు కార్డులు, ప్రతి కుటుంబానికి మూడు సెంట్ల స్థలం, చేనేత షెడ్లు వేయిస్తామని చెప్పి నేడు వాటిని విస్మరించడం దుర్మార్గమన్నారు. ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు ఇస్తామని, సాధారణంగా మరణిస్తే లక్ష రూపాయలు ఇస్తామని, నేతన్న నేస్తం గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఇస్తామని, బ్యాంకుల ద్వారా ప్రతి చేనేత కార్మికునికి 50 శాతం సబ్సిడీతో రూ. 2 లక్షల ముద్ర లోన్లు ఇస్తామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు, అధికారులు ప్రస్తుతం చేనేత కార్మికుల జీవన పరిస్థితులపై సమయం కేటాయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆగస్టు 7వ తేదీ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీలను నీటిపాటు చేశారన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

ఇచ్చిన హామీలను చేయని ఎడల ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. ధర్నాలో చేనేత కార్మిక సంఘం నాయకులు ఛాయా శ్రీనివాసులు, కనిక నాగరాజు, బుగిడేపల్లి సాబ్, బుగిడి కృష్ణమూర్తి, మల్లారి కృష్ణమూర్తి, ఉల్లిగడ్డల దూది పీరా, మాదిగుండు నరసప్ప, గడిగే వెంకటేష్, గడిగే బసవరాజు, శివ మాదుగుండు, నాగేష్, సిఐటియు మండల సహాయ కార్యదర్శి, యు రమేష్, పట్టణ నాయకులు పి రాజు పాల్గొన్నారు

ప్రమాదాలకు నిలయం ఆ రోడ్డు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మున్సిపాలిటీ పరిధిలో శివారు ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి .పాలకులు మారినా సమస్యలు మాత్రం తీరలేదని శివారు ప్రాంతాల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కనీసం కన్నెత్తి చూసిన పాపాన పోలేదు అంటూ దుమ్మెత్తి పోస్తున్నారు. అమరావతి నగర్‌లోనే కొత్తకాలనీ, రాజాసాహెబ్‌నగర్ దేవినగర్ వైఎస్ఆర్ నగర్ ప్రాంతాలలో రోడ్లు డ్రెయినేజీ సదుపాయం లేని పరిస్థితి చిన్నపాటి వర్షం కురిసిన నీరు నిలిచి ఇళ్ల మధ్యలో బురద మయంగా మారి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. అడిగిన ప్రతిసారి రోడ్లు మంజూరు అయ్యాయని డ్రైనేజీ వేయిస్తామని అధికారులు చెబుతున్నారు తప్ప పని చేసిన దాఖలాలు లేవంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. పన్నుల రూపంలో పురవాసుల నుండి మున్సిపాలిటీకి సుమారు రూ.18 కోట్ల వరకు ప్రతి ఏడాది ఆదాయం వస్తుంది. ఆ మొత్తం రాజకీయ నాయకుల నివాసాలు వద్ద బడా వ్యాపారులో ఉండే కాలనీలలో రోడ్లు డ్రైనేజీలకు వినియోగిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. పేదల నివసిస్తున్న ప్రాంతాలను అధికారులు నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదంటూ మండిపడుతున్నారు.

అధ్వానంగా పర్వతాపురం రోడ్డు: ఆదోని పట్టణ శివారులో పర్వతాపురం కాలనీ ఉంది అక్కడ సుమారు 1000 జనాభా నివసిస్తున్నారు. చిన్న అవసరమున్న ఆదోని పట్టణానికి రావాల్సి ఉంది సుమారు మూడు కిలోమీటర్ల రోడ్డు గుంతల మయంగా మారింది. రాత్రి వేళలో ఆ రోడ్డు కూడా వెళ్లే సమయంలో గుంతల్లో పడి కొందరు గాయాలు పాలైన ఘటనలు ఉన్నాయి. ఫ్యాక్టరీలు ఆ రోడ్డు వైపునే ఉన్నాయి. పత్తి లారీలు, ఆటోలు ఆ రోడ్డులో వెళ్లలేక అదుపుతప్పి కింద పడిన సందర్భాలు ఉన్నాయి. రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరినా అధికారులు కనీసం మరమ్మతులు కూడా చేయలేదని వాపోతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నాయి: వెంకటేష్

ఆదోని నుండి కాలనీకి వెళ్లే సమయంలో గుంతలు గమనించక బైకులు అదుపుతప్పి చాలామంది కిందపడి గాయాల పాలయ్యారు. వీధిలైట్లు లేని కారణంగా గుంతలు కనపడవు. రోడ్డుకు పడ్డ గుంతలను కనీసం గ్రావెల్తోనైనా పూడ్చాలని కోరినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్వతాపురం రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నాను. లేనియెడల గ్రామస్తులను సమీకరించి ఆందోళన నిర్వహిస్తాము


గుంతల మయ పర్వతాపురం రోడ్డు

రోడ్డు మరమ్మత్తు చేయాలని సూచించాము

కృష్ణ మున్సిపల్ కమిషనర్ ఆదోని

శివారు ప్రాంతాల్లో రోడ్లు డ్రెయినేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. లక్షల విలువ గల పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం కూడా పూర్తయింది. పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపకపోవడంతో కొంత ఆలస్యం అవుతుంది. త్వరలోనే శివారు ప్రాంతాలలో రోడ్లు, డ్రెయినేజీలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

రబీకి సాగునీరు అందించాలి

-తుంగభద్ర ప్రాజెక్ట్ కమిటీ సమావేశంలో తీర్మానం
-ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ టిప్పు సుల్తాన్

ప్రజాశక్తి-ఆదోని

తుంగభద్ర దిగువ కాలువకు రబీ సీజన్‌కు తుంగభద్ర డ్యామ్ నుంచి సాగునీటిని అందించాలని, మార్చి నెల మొదటి వారం వరకు సాగునీటిని అందించాలని ప్రాజెక్టు చైర్మెన్ టిప్పుసుల్తాన్ కోరారు సోమవారం ఆదోని తుంగభద్ర దిగువ కలువ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు సాగునీటి కోసం ఈనెల 4న జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేకంగా కలిసి ప్రత్యేక తీర్మానం చేయాలని ప్రభుత్వం నుండి అలాగే వెంటనే సాగునీటి విడుదలపై సమావేశం నిర్వహించాలని కోరుతామన్నారు. తుంగభద్ర డ్యామ్ అధికారులకు లేఖ రాయాలని కోరుతున్నట్లు కమిటీ చైర్మన్ టిప్పు సుల్తాన్ స్పష్టం చేశారు. ఆదోని టిబిపి ఎల్ఎల్‌సి కార్యాలయంలో ప్రాజెక్ట్ కమిటీ సమావేశం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ టిప్పు సుల్తాన్ అధ్యక్షతన ఎల్ఎల్‌సి ఇఇ పాండురంగయ్య ఆధ్వర్యంలో ఆదోని కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి తుంగభద్ర దిగువ కాలువ పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లు, డిఇలు ఎఇలు ఇతర అధికారులు హాజరయ్యారు. ముఖ్యంగా వచ్చే ఎండాకాలంలో రబీ సీజన్‌కి కూడా సాగునీరు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఖరీఫ్ 2025 కొనసాగింపుగా రబీ సీజన్ 2025-26 పంటలకు మార్చి మెదటి వారం వరకు సాగునీరు అందించాలని కమిటీలో ప్రత్యేకంగా తీర్మానించారు. తుంగభద్రడ్యామ్ లో ఎల్ఎల్‌సి వాటా ఉన్న నీరు 10.04 టిఎంసిల నీటిని మార్చి మొదటి వారం వరకు అందించి రబీ పంటలకు అందించి కాపాడమని అన్నారు. ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాల వల్ల తుంగభద్ర దిగువ కాలువకింద సాగుచేసిన పంటల రైతులు నష్టపోయారని అందువల్ల వారిని ఆదుకోవడానికి రబీలో సాగునీరు అందించాలని తీర్మానించారు. తుంగభద్ర డ్యామ్ గేట్ల మరమ్మతులకు వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ఒక నెల పొడిగించాలని ప్రత్యేక తీర్మానం చేశారు. హంద్రీనీవా కాలువ నుండి తుంగభద్ర దిగువ కాలువకు నీటి సరఫరా ప్రతిపాదనను సిద్ధం చేయడానికి తీర్మానం చేసినట్లు చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ హుస్సేన్ సాబ్, డిసి కమిటీ చైర్మన్‌లు ప్రసాద్, రమకాంత్‌రెడ్డి, అనంతసేనరెడ్డి , బోయఖాసిం, గోవర్ధన్ రెడ్డి,హుస్సేన్ , మహేశ్వర్ రెడ్డి, సోమశేఖర్, ధర్మారెడ్డిల తో పాటు డిఇలు షఫీ ఉల్లా, సుబ్బరాయుడు, నారాయణ, ఎఇలు ఈశ్వర్ , సంజీవ్ కుమార్ వున్నారు.


మాట్లాడుతున్న పాజెక్ట్ కమిటీ చైర్మన్ టిప్పు సుల్తాన్

ఇచ్చిన హామీలు అమలు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆస్పరి

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు అయినా మహిళలకు నెలకు రూ. 1,500, నిర్యుద్యోగులకు నిర్యుద్యోగ భృతి ఇవ్వడంలో విఫలం అయ్యిందని విమర్శించారు. వేదవతి ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరి మండలాన్ని చేర్చి తాగు, సాగునీరు ఇవ్వాలన్నారు. పది రోజుల కిందట కురిసిన అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ. 50 వేలు పరిహారం ప్రకటించి ఆదుకోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈనెల 6,7 తేదీల్లో మండలంలోని 33 గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో జీపు జాతా ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. 9,10న ఆస్పరి నుంచిఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేపట్టే పాదయాత్రలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు రంగస్వామి, రామాంజనేయులు, మండల కమిటీ సభ్యులు మధు రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మండల కార్యదర్శి బాలకృష్ణ

నగరడోన రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-చిప్పగిరి

నిలిచిపోయిన నగరడోన రిజర్వాయర్ పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేయాలని సిపిఎం డివిజన్ నాయకులు హనుమంతు, కెపి నారాయణస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు సాగునీటి పంటలకు ఉపయోగపడే వేదవతి, నగర డోనా రిజర్వాయర్ పనులు కు నిధులు కేటాయించి త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. తీవ్ర వర్షాలతో నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. రైతుల సమస్యలపై ఈనెల 9, 10 తేదీలలో పెద్ద ఎత్తున పాదయాత్ర చేపడుతున్నామన్నారు. అందుకు ఆలూరు, చిప్పగిరి, అలహర్వి , హొళగొంద మండలాల కు చెందిన రైతులను చైతన్య పరిచేందుకు ఈనెల 5,6 తేదీలలో జీపు జాతా కార్యక్రమము నిర్వహిస్తున్నామన్నారు. రైతులందరిని కూడా పాదయాత్ర లో పాల్గొని జయప్రదం చేసేలా సమయత్తం చేస్తామన్నారు. సిపిఎం మండల నాయకులు కృష్ణ, విటల్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న హనుమంతు

ఆటో దగ్ధం... 3 లక్షలు నష్టం

ప్రజాశక్తి- దేవనకొండ

దేవనకొండ మండల పొట్లపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో ఓ ఆటోకు గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. బాధిత ఆటోడ్రైవర్ కూలీల వివరాల మేరకు... తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామం నుండి పత్తి తీత కొరకు రోజువారి పనిలో భాగంగా పొట్లపాడు గ్రామ పొలంలో పత్తి తీస్తుండగా గుర్తుతెలియని దుండగులు ఆటోకు నిప్పు పెట్టారు. ఈ అగ్ని ప్రమాదంలో ఆటో పూర్తిగా కాలిపోయి సుమారు రూ.మూడు లక్షలు నష్టం సంభవించినట్లు తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీసులకు విచారించగా ఎటువంటి ఫిర్యాదు రాలేదన్నారు.



విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందాలి

ప్రజాశక్తి -ఎమ్మిగనూరు

విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పట్ల నైపుణ్యం పెంపొందాలని వీవర్స్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణ్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు ఈరన్న పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీవర్స్ కానీలో విద్యార్థులు ఆటోమోటివ్, రీటైల్, ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ల స్కిల్ కాంపిటీషన్ తదితర అంశాలపై నమూనా ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. వారు మాట్లాడుతూ విద్యార్థులను నైపుణ్య ఆధారిత విద్యలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ వివిధ ప్రాజెక్టులు, వర్కింగ్ మోడల్స్, ప్రాక్టికల్ డెమోస్, టూల్ ఐడెంటిఫికేషన్, కస్టమర్ సర్వీస్, ఎలక్ట్రానిక్ సర్క్యూట్ అసెంబ్లింగ్ వంటి అంశాల్లో ప్రతిభ చాటారు. స్కిల్స్ నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా నిత్యజీవితంలో ఎంతో తోడ్పడుతాయని అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థుల సజనాత్మకతను నైపుణ్యాన్ని ప్రశంసించారు. విజేతలకు సర్టిఫికెట్లు ,బహుమతులు అందజేయబడ్డాయి. విజయవంతం చేసిన వంశీ, శ్రీహరి వెంకటలక్ష్మి ప్రధానోపాధ్యాయులు నాగభూషణ్ రెడ్డి అభినందించారు.



కర్నూలు విచారణకు హాజరయిన వైసిపి ముఖ్యనేతలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వైసిపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఆర్.శ్యామల, రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి , సివి రెడ్డి కర్నూలు బస్సు ప్రమాదంపై యూటూబ్‌లో మాట్లాడిన తీరుపై అధికార టిడిపి కూటమి ప్రభుత్వం కేసులు నమోదు చేసింది. ఈక్రమంలో వారిపై పెట్టిన కేసులు విచారణ రావడంతో కర్నూలు డిఎస్‌పి ముందు వైసిపి ఆర్.శ్యామల, వెంకటరెడ్డి హాజరయ్యారు. కర్నూలు నగరంలో చిన్నటేకూరు వద్ద ఇటీవల జరిగిన బస్సు దుర్ఘటనలో కూటమి ప్రభుత్వం అక్రమంగా 27 మంది పై వైసిపి నాయకులు సోషల్ మీడియా వాళ్ళ పై కేసు నమోదు చేసిందన్నారు. ఈ విషయంపై వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి.మోహన్ రెడ్డి స్వగృహంలో కలిసి ఈ అక్రమ కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎస్‌పి ఆఫీస్‌లో విచారణకు హాజరు అయ్యారు. న్యాయం చేయాలేని పక్షం లో కోర్టు ను ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని అక్రమ కేసులకు భయపడేది లేదని పార్టీ నాయకులు చర్చించి భరోసా ఇచ్చారు.

వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు కర్నూలు ఇంచార్జి ఎస్‌వి మోహన్ రెడ్డిని పార్టీ ముఖ్య నేతల పాల్గొన్నారు.


కర్నూలులో మీడియాతో మాట్లాడుతున్న వైసిపి అధికార ప్రతినిధి ఆర్.శ్యామల

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మెగా డిఎస్సి-2025లో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి)గా ఉద్యోగం సాధించిన అభ్యర్థి దూదేకుల సికిందర్‌ను ఆ సంఘం అధ్యక్షుడు రుక్మాన్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు ఖాజా, ఆదోని డివిజన్ హెడ్ కానిస్టేబుల్ జానీ, ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు వహాబ్, అభ్యర్థి తల్లిదండ్రులు మన్సూర్, రజియలు సోమవారం శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్య సాధనతో నిరంతరం కష్టపడి చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. అలాగే జిల్లాలో ఉద్యోగం సాధించిన 42 మంది దూదేకులస్థులను అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఎంకె కోచింగ్ డైరెక్టర్ ఆశాలుక్మాన్, ఎఆర్ స్పోర్ట్స్ అధినేత హుమేరా-ముంతాజ్, అభ్యర్థి కుటుంబ సభ్యులు ఖాసింబీ, సాగర్, మహమ్మద్, ఆసియ, షఫీ, నూర్జహాన్, జాకీర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



స్వేచ్ఛ స్వభావం కలిగి ఉండాలి

ప్రజాశక్తి - ఆదోని

స్వచ్ఛందంగా నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛా స్వభావం విద్యార్థులు అలవర్చుకోవాలని నారాయణ స్కూలు ప్రిన్సిపల్ లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. నారాయణ స్కూల్లో 'స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్'ను సోమవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించడం అలవర్చుకోవాలన్నారు. ఎజిఎం రమేష్ కిడ్స్ కోఆర్డినేటర్ జయిబా మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, ఒక్కొక్క విద్యార్థి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.

మార్చి నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

- ఇన్‌ఛార్జి ఎఇ వీరేంద్ర

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రభుత్వం నుంచి ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు మార్చి చివరి నాటికి పూర్తి చేసుకోవాలని సచివాలయం డిజిటల్ అసిస్టెంట్, గృహ నిర్మాణ శాఖ ఇన్‌ఛార్జి ఎఇ వీరేంద్ర పేర్కొన్నారు. సోమవారం స్థానిక హౌసింగ్ శాఖ కార్యాలయంలో ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు జగనన్న కాలనీ పేరుతో ఇంటి స్థలాలు కేటాయించారని తెలిపారు. మండలంలో మొత్తం 2088 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలు మంజూరు అయ్యాయని, ఇందులో 1101 మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్నారని వివరించారు. ఇంకా 987 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదని ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు రూ.1.8 లక్షలతోపాటు అదనంగా మరో రూ. 50 వేలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. 2026 మార్చి చివరి లోపు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టని పక్షంలో మంజూరైన ఇంటి పట్టాలు రద్దు చేసే అవకాశం ఉందని, లబ్ధిదారులు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

నీలం రామచంద్రయ్య స్మారక సభలు

ప్రజాశక్తి-వెల్దుర్తి : విప్లవ ఉద్యమంలో అమరులకు ఘన నివాళి అర్పించడం నవంబర్ లో ఈ సభలు దేశవ్యాప్తంగా జరుపుకుంటామని, ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో కర్నూలు సిటీ సి క్యాంపు డ్రైవర్ అసోసియేషన్ కార్యాలయంలో ఈనెల 6 న నిర్వహించే సభకు సంబంధించిన గోడ పత్రికలు విడుదలచేశారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ నాయకులు రంగనాయకులు, వెల్దుర్తి మండల ఐఎఫ్‌టియు కార్యదర్శి చంటి మాట్లాడుతూ కర్నూలు జిల్లా కల్లూరు మండలం లోని బొల్లవరం గ్రామంలో జన్మించి ప్రపంచ స్థాయికి విప్లవ ఉద్యమ నాయకుడిగా తనకంటూ ఒక ప్రత్యేకత ఉన్న విప్లవ నాయకుడు నీలం రామచంద్రయ్య అన్నారు. ఉపాధ్యాయుని వృత్తి కొనసాగిస్తూ దేశం లోని పేద ప్రజలను పీడిస్తున్న పరిస్థితులను చూడలేక ఉపాధ్యాయుని వృత్తి , ఎమ్మెల్సీ పదవిని వదులుకొని రాజ్య హింసకు గురవుతున్న అణగారిన పేద ప్రజలు కోసం విప్లవ కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై విప్లవ ఉద్యమంలో గోదావరి లోయ ప్రతిఘటన పోరాటానికి పెద్దన్నగా పిలుచుకునే నిలువెత్తుతున్న విప్లవ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న నాయకుడు, చంద్ర పుల్లారెడ్డి చేసే ఉద్యమానికి ఆకర్షితుడై నీలం రామచంద్రయ్య , చంద్ర పుల్లారెడ్డి శిష్యునిగా ఆయన అడుగుజాడల్లో విప్లవ ఉద్యమంలో చాలా చురుకైన నాయకుడిగా ఎదిగి అతి తక్కువ కాలంలోనే అగ్రస్థాయికి ఎదిగిన నాయకుడుగా ఎదిగారని తెలిపారు. కార్యక్రమంలో రైతులు యు.పెద్దమద్దిలేటి, బి.రంగముని, వెంకట్రాముడు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్, మారకద్రవ్యాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి -కోడుమూరు

యువత మారకద్రవ్యాలకు బానిసలు కాకుండా, సైబర్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలని ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలిసా తెలిపారు. సోమవారం ఐజి ఆర్కే రవికృష్ణ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని సాయిరాం, కెవిఆర్ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలు, మారకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు పోలీసు కళాబృందంతో అవగాహన సదస్సు నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహనతో కలిగి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆధారం చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. మత్తు పదార్థాలు, సైబర్ మోసాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. వాట్సప్, ఫేస్‌బుక్ ఇతర యాప్స్, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని తెలిపారు. ఫోన్లో ఒటిపి, పేటీఎం, గూగుల్ పే, ఫోన్‌పే, కెవైసి అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించ కూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మణికంఠ, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



భారత మహిళల క్రికెట్ వరల్డ్ కప్ విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

భారత మహిళల క్రికెట్ జట్టు, ప్రపంచకప్ ఫైనల్‌లో ఘనవిజయం సాధించిన నేపథ్యంలో అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణం ఆనంద సంబరాలతో మార్మోగింది. అశోకా విద్యార్థినులు జాతీయ జెండాలు చేత పట్టుకుని జై హింద్ టీమ్ ఇండియా జిందాబాద్ నినాదాలతో సోమవారం సంబరాలు చేసుకున్నారు. అశోకా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. నవీన్ మాట్లాడుతూ భారత జట్టు చూపిన పట్టుదల, ఐక్యత ఆత్మవిశ్వాసం ప్రతి మహిళా విద్యార్థినికి స్ఫూర్తి కావాలన్నారు. మన విద్యార్థినులు కూడా భవిష్యత్‌లో తాము ఎంచుకున్న రంగాల్లో భారత్ గర్వపడేలా చేయగలరనే నమ్మకం ఉందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు భారత జట్టుకు శుభాకాంక్షలు తెలుపుతూ త్రివర్ణ పతాకాలతో కళాశాల ఆవరణాన్ని అలంకరించారు. సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు కలిసి విజయోత్సవాన్ని జరుపుకున్నారు. మహిళా శక్తి, జట్టు భావన నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే లక్ష్యంతో కళాశాలలో నిర్వహించారు. విద్యార్థినులు క్రికెట్ జట్టు విజయాన్ని మహిళా శక్తి ప్రతీకగా భావిస్తూ మహిళలు ఏ రంగంలోనైనా విజయం సాధించగలరని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొని భారత జట్టు విజయాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు



వన్ హెల్త్ అప్రోచ్ పై ర్యాలీ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వన్ హెల్త్ అప్రోచ్ అనేది ఒక సమగ్ర అరోగ్య విధానమని దీని ద్వారా మానవ, జంతు . పర్యావరణ ఆరోగ్యం పరస్పర అనుసంధానాన్ని గుర్తించి అందరికీ మంచి ఆరోగ్య ఫలితాలను అందించడానికి ఏర్పాటు చేసినదే వన్ హెల్త్ అప్రోచ్ అని మెడికల్ ఎడ్యుకేషన్ సర్వజన వైద్యశాల సూపరింటెండెట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్, ఐసిఎంఆర్ సూచనల మేరకు నెల రోజులు వన్ హెల్త్ ఆరోగ్య విధానంపై కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యం, పశువైద్యం , పర్యావరణ నిర్వహణ వంటి రంగాలలో ప్రయత్నాలను సమన్వయం చేయడం ద్వారా మహమ్మారి, జూనోటిక్ వ్యాధులు , యాంటీమైక్రోబయల్ నిరోధకత వంటి ప్రపంచ ఆరోగ్య ముప్పులను నివారించడానికి, అంచనా వేయడానికి , ప్రతిస్పందించడానికి ఇది ఉపయోగించబడుతుందని తెలిపారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సుధా కుమారి మాట్లాడుతూ ఇది ప్రజలు, జంతువులు , పర్యావరణం ఆరోగ్యం విడదీయరాని విధంగా ముడిపడి ఉందనే సూత్రంపై నిర్మించారని ఉదాహరణకు పట్టణీకరణ , అడవి ప్రాంతాలలోకి చొరబడటం వంటి మానవ కార్యకలాపాలు జంతువుల నుండి మానవులకు వ్యాధులు సంక్రమించి వ్యాప్తి చెందడానికి కొత్త అవకాశాలను సృష్టించగలవని తెలిపారు. విద్యార్థులు ర్యాలీలో 'యాంటీబయాటిక్స్ వాడకం తగ్గించాలని', మొక్కలు నాటాలని, 'జంతువుల కాటుకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని', 'పర్యావరణాన్ని కాపాడాలని' కోరుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిందియా శుభప్రద, సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ పి.పద్మజ, డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ పద్మజ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివబాల, డాక్టర్ రేణుక, వన్ హెల్త్ అవేర్నెస్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ వైష్ణవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రవి నాయక్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రసన్న రాణి,డాక్టర్ కిరణ్ కుమార్, లెక్చరర్ సురేష్ కుమార్, ఇంజనీర్ రాజశేఖర్, సీనియర్ రెసిడెంట్ డాక్టర్ యాస్మిన్, పిజీ లు డాక్టర్ మౌనిక, నర్మద, అపర్ణ కార్తీక్, నషరత్ జొహెరా, సబీహా, యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.



వన్‌హెల్త్ అప్రోచ్ కార్యక్రమంలపై నిర్వహించిన ర్యాలీలో వైద్యాధికారులు, వైద్యులు


డిఇఒకు వినతిపత్రం ఇస్తు, ఎస్ఎఫ్ఐ నాయకులు

హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నుండి అక్రమ వసూళ్లు పాల్పడుతున్న ప్రధానోపాధ్యాయుడు కె.కృష్ణమూర్తి పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగప్ప డిమాండ్ చేశారు. సోమవారం డిఇఒకు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ మాచని సోమప్ప పాఠశాలలో కొత్తగా చేరిన 850 మంది విద్యార్థుల నుండి రూ.150 వసూలు చేశారన్నారు. విద్యార్థులకు టిసి కోసం రూ.వంద వసూలు చేస్తున్నారు. ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కృష్ణమూర్తి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల నుండి అక్రమంగా వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించాలని ఆయన డిఇఒను కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు శ్రీవాసులు, అమర్, అంజి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్

ప్రజాశక్తి - క్రిష్ణగిరి

మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కెఇ. శ్యాం కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలం కొండ నబిసాహెబ్, క్రిష్ణగిరి మండల టిడిపి సీనియర్ నాయకుడు కటారు కొండ మర్రి శ్రీరాములు, కటారు కొండ మాజీ జడ్‌పిటిసి మర్రి మోహన్ రెడ్డి, క్రిష్ణగిరి మండల టిడిపి అధ్యక్షుడు పెనుకులపాటి దామోదర్ నాయుడు, క్రిష్ణగిరి మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు బొంతిరల్ల రఫీ, క్రిష్ణగిరి మండల టిడిపి జనరల్ సెక్రెటరీ యూ గురుస్వామి అధ్యక్షతన సోమవారం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్దొడ్డి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ కాలువలకు రూ. 20 లక్షలతో వేసిన రోడ్డు ప్రారంభం బొంతిరళ్ల గ్రామపంచాయతీ భవనానికి రూ.33 లక్షలతో భూమి పూజ సిసి రోడ్లు డ్రైనేజ్ కాలువలకు రూ. 33 లక్షల తో వేసిన రోడ్లను ప్రారంభించారు. ఆలం కొండ గ్రామంలో సిసి రోడ్లు కాలువలు నిర్మాణ పనులకు రూ.35 లక్షలతో కటారు కొండ గ్రామంలో రూ. 39 లక్షలతో సిసి రోడ్లు ఆయా గ్రామంలో నిర్మించిన పనులను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ఈ నిధులతో కొత్త సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు వంటి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టే అవకాశం వచ్చింది అన్నారు. గ్రామాలను అభివృద్ధికి నూతన ఉత్తేజం నిధుల మంజూరు క్రిష్ణగిరి అభివృద్ధికి నూతన ఉత్తేజాన్ని ఇస్తుందని చెప్పవచ్చు. మెరుగైన మౌలిక సదుపాయాలతో గ్రామాల ప్రజలకు సుఖమయమైన జీవనాన్ని అందించేందుకు, ఈ నిధులు ఉపయోగపడతాయని ఇంకా గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలవులు లేకపోయినా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి గ్రామానికి అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఆలం కొండ సర్పంచ్ షేక్ షహనా, ఆలం కొండ షేక్ రఫీ,ఆలం కొండ సురేష్,కటారి కొండ టిడిపి నాయకులు మర్రి వెంకటేశ్వర రెడ్డి, మర్రి మురళీమోహన్ రెడ్డి, మర్రి రవికుమార్ రెడ్డి, బొంతి రళ్ల మహబూబ్ బాషా, లక్ష్మీనారాయణ బొంతిరల్ల సర్పంచ్ రవి మోహన్,పందిర్లపల్లె మోహన్,పెద్దొడ్డి ధనుంజయ, కోయిలకొండ సహకార సొసైటీ చైర్మన్ నక్క నాగరాజు, టిడిపి మండల ఉపాధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,చిట్యాల మనీష్ గౌడ్, కోయిలకొండ సర్పంచు లక్ష్మీఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.



టిడ్కో లబ్ధిదారులు పూర్తి డిడి చెల్లించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

జగన్నాథ గట్టుపై ఉన్న ఎన్టీఆర్ కాలనీ టిడ్కో గృహాలకు సంబంధించి 365 చదరపు అడుగుల గృహానికి రూ.25,000 లు, 430 చదరపు అడుగుల గృహానికి రూ.50,000 చెల్లించాల్సి ఉంటుందని, సగం నగదు చెల్లించిన లబ్ధిదారులు పూర్తిగా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని టిడ్కో అధికారి పెంచలయ్య పేర్కొన్నారు. పూర్తి రుణం పొందిన లబ్ధిదారులు నగరపాలక కార్యాలయంలో ఫోటో, ఆధార్‌కార్డు ఇవ్వాలని సూచించారు. త్వరలో గృహాలను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పెంచలయ్య పేర్కొన్నారు.

నన్నూరులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నన్నూరు గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బి.నాగన్న డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో నన్నూరు గ్రామ సచివాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నాగన్న మాట్లాడుతూ బంగ్లా ఏరియా సమీపంలో అదనపు రేషన్‌షాపు ఏర్పాటుచేయాలన్నారు. గ్రామంలో విద్యుత్ విద్యుత్ స్తంభాలను నెలకొల్పాలన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.మల్లేష్ , బుజ్జన్న, బషీర్, స్వాములు , రవి,హరి, ఆంజనేయులు, జయకుమార్, దేవరాజ్ శ్రీనివాసులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి -హొలగుంద

విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన ఉండాలని, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఎస్ఒ పద్మావతి అన్నారు. సోమవారం పాఠశాలలో స్టూడెంట్ అకాడమిక్ యాక్టివిటీలో భాగంగా స్కూల్‌లో మోడల్ పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఎన్నికల అధికారి ఉప ఎన్నికల అధికారి పద్ధతిలో ఎన్నికల నిర్వహణ కోసం విద్యార్థులకు ఓటు హక్కు కల్పించారు. పోలింగ్ ఆఫీసర్, బూత్ ఏజెంట్లను మైక్రో అభ్యర్థులను ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యార్థి దశ నుంచే ఎన్ని కలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని ఎస్ఒ పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రావణి, హారిక, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఓటు వేసే పద్ధతిపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

ఉచితంగా బిఎస్ఎన్ఎల్ సిమ్ముల పంపిణీ

ప్రజాశక్తి- వెల్దుర్తి

వెల్దుర్తి పాత బస్టాండ్ లో బిఎస్ఎన్ఎల్ ఎస్‌డిఇ రాజశేఖర్ గుప్త ఆధ్వర్యంలో ఉచిత బిఎస్ఎల్ సిమ్‌ల పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో మన స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన సిమ్ములను పంపిణీ చేసినట్లు తెలిపారు. సిమ్ తీసుకున్న వారికి నెలరోజుల పాటు ఉచితంగా అపరిమిత కాల్స్, రోజుకు 2 జిబి ఇంటర్నెట్ సేవలను ఉపయోగించుకోవచ్చని అన్నారు. 4జి, 5జి సెల్ ఫోన్లకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. సిమ్ములు తీసుకోవడానికి వెల్దుర్తిలో మంచి స్పందన లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెటిఒగోపాల్, టిటి.వేణుగోపాల్, సిబ్బంది కృష్ణ, చంద్రశేఖర్, డ్రైవర్ ఆనంద్ లు పాల్గొన్నారు.

ఎంపిపి నిధులతో రచ్చుమర్రి సమస్య పరిష్కారం

ఎంపిడిఒ నూర్జహాన్

ప్రజాశక్తి -మంత్రాలయం



మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో బిసి కాలనీలో నెలకొన్న సమస్యకు ఎంపిపి నిధులతో పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపిడిఒ నూర్జహాన్ పేర్కొన్నారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. ఇటివల రచ్చుమర్రి గ్రామంలో బిసి కాలనీలో నెలకొన్న సమస్యకు రాజకీయ గ్రహణం అంటూ వచ్చిన వార్త పై ఆమె స్పందించారు. వర్షపు నీరు వెళ్ళడానికి కాలువలు లేక నిలువ ఉన్న నీటి వల్ల కాలనీలో పారిశుధ్య సమస్య ఏర్పడి దోమలు ఈగలకు నిలయంగా మారింది. గత 20 ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోకవడం పై ఎంపిపి గిరిజమ్మ స్పందించి నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలో మండల కమిటీ ఆమోదంతో కాలనీలో సిసి రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ కు శ్రీ కారం చుడుతున్నట్లు చెప్పారు

పంట కోత ప్రయోగంతో దిగుబడి అంచనా

ప్రజాశక్తి -కోడుమూరు



పంట కోత ప్రయోగం ద్వారా పంట దిగుబడి అంచనా వేయొచ్చని మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గోరంట్ల గ్రామంలో సాగు చేసిన వేరుశనగ పంటలో ఎంఎఒ రవి ప్రకాష్ పర్యవేక్షణలో పంట కోత ప్రయోగం చేశారు. గోరంట్ల గ్రామానికి చెందిన ఉమాదేవి అనే రైతు సాగుచేసిన వేరుశనగ పంటలో పంట కోత ప్రయోగంలో 5 మీటర్ల వెడల్పు , 5 మీటర్ల పొడవు పంట కోత ప్రయోగంలో 2.100 కిలోల దిగుబడి వచ్చింది. ఎఇఒ బాలకృష్ణ, వి ఏ హెచ్ హరి ప్రసాద్, వి ఏ ఏ సుబ్రహ్మణ్యం, గ్రామ రైతులు పాల్గొన్నారు.

స్పందనలో నాలుగు వినతుల స్వీకరణ

ప్రజాశక్తి- సి బెళగల్

తహసీల్దార్ వెంకటలక్ష్మి సోమవారం ఆయా శాఖధికారుల, సిబ్బంది సమక్షంలో స్పందన కార్యక్రమం చేపట్టారు. ఇందుకు బురాన్ పంచాయతీ నుండి మాదాసి కురువ కులం ధ్రువీకరణ ఇవ్వాలని, మరో ముగ్గురు రైతులు భూములను సర్వే చేసి కొలతలు సక్రమంగా వేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సోమవారం వచ్చే వినతులకు, ఇతర సమస్యలకు పరిస్కారం చూపాల్సిన అవసరం మనకంతా ఉందని తహసీల్దార్ సంబందించిన అధికారులతో, సిబ్బందితో సూచించారు.

స్పీకర్స్,వైర్లెస్ మైక్స్ వితరణ

ప్రజాశక్తి-ఆదోని : విద్యార్థుల సౌకర్యార్థం స్కూలు కు సౌండ్ సిస్టం అందజేయడం అభినందనీయమని ఆర్ఆర్ లేబర్‌కాలనీ మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం రవి తెలిపారు. సోమవారం దాత వేద వ్యాసచార్ నగరాజ్ సౌజన్యంతో రూ 30 విలువ గల సౌండ్ సిస్టంను వితరణ చేశారు హెచ్ఎం రవి మాట్లాడుతూ పాఠశాలకు 2 ఆహుజ స్పీకర్స్, 2 వైర్లెస్ మైక్స్ ,2 వాల్‌స్పీకర్స్‌ను ఇవ్వడంఅభినందనీయం అన్నారు.